ADMISSIONS ARE IN PROGRESS 2024-25
Secretary & Correspondent
Bikki Venkateshwarlu
M.Sc (Physicis), M.Ed.
Join your kids with us &
Empower their Academic Excellence with Ethical Foundations
INDIRA VIDYALAYA
Nursery to VII class, English Medium
Near Bodrai, Mahabubabad.
Cell: 9701912300, 9705412300

దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 01 సంచిక : 322 ఆదివారం 17-11-2024 ఎడిటర్ : వేముల అయోధ్య రాములు పేజీలు : 4 వెల : 5 రూ/..

## బీజేపీ ప్రభుత్వంలో అభివృద్ధికి ప్రాధాన్యత

- ఓటు బ్యాంకు రాజకీయాలకు దూరంగా ఉంటుంది - ప్రజల కోసం, ప్రజలచే అభివృద్ధి మా నినాదం
- భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే లక్ష్యం -- హిందూస్థాన్ టైమ్స్ లీడర్‌షిప్ సమ్మిట్‌లో ప్రధాని మోడీ
- ఉగ్రవాదులు భారత్‌ను భయ పెట్టలేరు - పాకిస్థాన్‌కు పరోక్షంగా సవాల్ విసిరిన ప్రధాని



**న్యూఢిల్లీ, నవంబర్ 16:** ప్రధాని నరేంద్ర మోడీ పాకిస్థాన్‌కు పరోక్షంగా సవాల్ విసిరారు. ఉగ్రవాదులు తమ ఇళ్లలో కూడా సురక్షితంగా ఉండలేకపోతున్నారన్నారు. భయం భయంగా జీవించాల్సిన పరిస్థితి ఏర్పడిందని మోడీ అన్నారు. శనివారం హిందూస్థాన్ టైమ్స్ లీడర్‌షిప్ సమ్మిట్‌లో ప్రధాని ఉగ్రవాదం, అభివృద్ధి, ప్రభుత్వ విధానాలపై కూలంకషంగా చర్చించారు. సదస్సు ప్రాంగణంలో ప్రదర్శించిన 26/11 ముంబయి పేలుళ్ల కథనాలను వీక్షించిన ఆయన ఆ ఘటనపై స్పందించారు. "ఈ రోజు నేను 26/11 దాడికి సంబంధించిన నివేదికలను ఎగ్జిబిషన్‌లో చూశాను. ఆ సమయంలో ఉగ్రవాదం భారతీయులకు పెద్ద ముప్పు. ప్రజలు సురక్షితంగా లేరని భావించారు. కానీ ఇప్పుడు పరిస్థితి మారింది. ఇప్పుడు ఉగ్రవాదులు తమ సొంత ప్రదేశాల్లో కూడా సురక్షితంగా లేరు. భయంభయంగా బతుకుతున్నారు. ఇక, వారు మనల్ని భయపెట్టలేరు" అని ఆయన అన్నారు. అనంతరం మోడీ తమ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం ఎప్పుడూ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని, ఓటు బ్యాంకు రాజకీయాలకు దూరంగా ఉందని అన్నారు. 'ప్రజల కోసం, ప్రజలచే అభివృద్ధి' అనేది తమ ప్రభుత్వ స్పష్టమైన లక్ష్యమన్నారు. తాము ప్రజా ప్రయోజనాల దిశలో మాత్రమే పయణిస్తున్నామన్నారు. భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ప్రధాని మోడీ అన్నారు. భారతదేశాన్ని సుసంపన్నమైన, అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యం, భారతీయులు తమ నమ్మకాన్ని అందించారని, ఆ నమ్మకాన్ని పూర్తి చిత్తశుద్ధితో నెరవేరుస్తున్నామని ఆయన అన్నారు. సోషల్ మీడియా ద్వారా వ్యాప్తి చెందుతున్న తప్పుడు సమాచారం, పుకార్లను కూడా ఆయన ప్రస్తావించారు. స్వాతంత్ర్యానంతరం భారతదేశంలో యువతలో రిస్క్ తీసుకునే స్ఫూర్తి కొరవడిందని, అయితే గత 10 ఏళ్లలో ఇది పూర్తిగా మారిపోయిందని ప్రధాని మోడీ తెలిపారు. ప్రస్తుతం భారతదేశంలో 1.25 లక్షలకు పైగా నమోదైన స్టార్టప్‌లు ఉన్నాయని, మన యువత దేశం గర్వించేలా చేయాలని ఎదురు చూస్తున్నారని ఆయన అన్నారు. తమ ప్రభుత్వం చేపట్టిన పారిశుధ్యం, ఉపాధి కల్పన పథకాలను కూడా ప్రధాని ప్రస్తావించారు. "మన దేశంలో మరుగుదొడ్లు నిర్మించాలనే ప్రచారం ప్రారంభించబడింది. ఈ పథకం పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడంలో మాత్రమే కాకుండా ఉపాధిని సృష్టించడం, ఆర్థిక వ్యవస్థను పెంపొందించడంలో సహాయపడింది. ఈ పథకం గౌరవం, భద్రతను అందిస్తుంది." అని తెలిపారు.

## మూసీ మే లూటో ఢిల్లీ మే బాటో

**ఇక్కడ సొమ్మంత ఢిల్లీకి దోచిపెడుతున్న సీఎం రేవంత్**

**తుమ్మితే ఊడేముక్కు సీఎం రేవంత్ పదవి**




హైదరాబాద్, నవంబర్ 16 : హైదరాబాద్ : మూసీ మే లూటో ఢిల్లీ మే బాటో అనే విధంగా ఉన్నది కాంగ్రెస్ నేతల తీరు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. రేవంత్ రెడ్డి సీఎం కుర్చీ ఉండాలంటే ఢిల్లీకి మూటలు పంపాలి.. అందుకే మూసీలో డబ్బులు లూటీ చేసి, బ్యాగులు ఢిల్లీకి పంపుతున్నాడని కేటీఆర్ విమర్శించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని పలువురు కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్‌లో చేరిన సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. రేవంత్ రెడ్డి పదవి తుమ్మితే ఊడిపోయే ముక్కు లాంటింది. ఢిల్లీ వాళ్లకు కోపం వస్తే పదవి ఎప్పుడు ఊడుతుందో తెలియదు. రాహుల్ గాంధీకి డబ్బులు కావాలి. ప్రియాంక గాంధీ కూడా ఉన్నారు. వాళ్లకు డబ్బులు పంచాల్సిందే. అందుకే మూటలు పంపే పనిలో ఉన్నారని కేటీఆర్ విమర్శించారు. తెలంగాణలో పదేళ్లలో భారీగా భూముల ధరలు పెరిగాయి. అప్పుడు మేము పారదర్శకంగా భూముల వేలం వేస్తే ఒక ఎకరాకు వందకోట్లు పోయింది. అప్పుడు కూడా అందులో స్కాం ఉందని రేవంత్ రెడ్డి ఆరోపణలు చేశాడు. ఓఆర్ఆర్ లీజును ఒక సంస్థకు రూ. 7 వేల కోట్లకు ఇస్తే లక్ష కోట్లు వచ్చేదాన్ని రూ. 7 వేల కోట్లే ఇచ్చారన్నాడు. మరీ ఇప్పుడు మున్సిపల్ మినిస్టర్ నువ్వే కదా? ఆ టెండర్ రద్దు చేసి రూ. లక్ష కోట్లు తీసుకురా. నేను కోకాపేట భూముల్లో అవినీతి చేశానని అన్నావ్. విచారణ జరుపు. తప్పు చేస్తే శిక్ష వేయ్ అని రేవంత్ రెడ్డికి కేటీఆర్ సవాల్ విసిరారు.

## విద్యార్థులు చనిపోతున్నా పట్టించుకోరా?

**రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తోంది?**

**ఏబీవీపీ నాయకులపై దాడి చేయడం దుర్మార్గం**

**ట్రిపుల్ ఐటీ ఘటనలపై కేంద్ర మంత్రి బండి సంజయ్**



**తొలి సమయంహైదరాబాద్, నవంబర్ 16:** ట్రిపుల్ ఐటీ ముట్టడికి వెళ్తున్న ఏబీవీపీ నాయకులు అరెస్ట్‌లను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఖండించారు. ఈ సందర్భం గా బండిసంజయ్ స్పందిస్తూఏబీవీపీ నాయకులపై పోలీసుల, బాసర ట్రిపుల్ ఐటీ సెక్యూరిటీ సిబ్బంది దాడి చేయడం దుర్మార్గమన్నారు. ఆత్మహత్య చేసుకున్న బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థినికి న్యాయం చేయమంటే విచక్షణారహి తంగా దాడి చేయిస్తారా? అని, బాసర ట్రిపుల్ లో పరిస్థితి రోజురోజుకూ దిగజారుతుంటే రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తోంది? విద్యార్థులు చనిపోతున్నా పట్టించుకోరా? అని ఆయన ప్రశ్నించారు. అంతేకాకుండా.. బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను ఎందుకు పరిష్కరించడం లేదు? అని, విద్యార్థుల పక్షాన ఆందోళన చేస్తున్న ఏబీవీపీ నాయకులను ఎక్కడికక్కడ అరెస్ట్ చేయడం హేయమైన చర్య అని ఆయన మండిపడ్డారు.

### శిరోమణి అకాలీదళ్ అధ్యక్ష పదవికి

## సుఖ్‌బీర్ సింగ్ బాదల్ రాజీనామా

**చండీగఢ్ నవంబర్ 16:** శిరోమణి అకాలీదళ్ అధ్యక్ష పదవికి సుఖ్‌బీర్ సింగ్ బాదల్ (62) శనివారం రాజీనామా చేశారు. ఈ విషయాన్ని పంజాబ్ మాజీ విద్యాశాఖ మంత్రి దల్జిత్ ఎస్ చీమా ట్వీట్ చేశారు. కొత్త అధ్యక్షుడి ఎన్నికకు మార్గం సుగమం చేసేందుకు ఎస్ఎడి అధ్యక్షుడు సుఖ్‌బీర్ సింగ్ బాదల్ ఈరోజు పార్టీ వర్కింగ్ కమిటీకి తన రాజీనామాను సమర్పించినట్లు చీమా ట్వీట్ చేశారు. ఇటీవల సిక్కు మత పెద్దలు సుఖ్‌బీర్‌ను టంకయ్యగా డిక్లేర్ చేసిన విషయం తెలిసిందే. ఆ కేసులో ఆయనకు శిక్ష పడాల్సి ఉంది.

## నేటి నుండి గ్రూప్-3 పరీక్షలు..

**రెండు రోజుల పాటు 3 పరీక్షల నిర్వహణ**

**రాష్ట్రవ్యాప్తంగా 1,401 కేంద్రాల ఏర్పాటు**

**పరీక్షలకు హాజరుకానున్న 5.36 లక్షల అభ్యర్థులు**

**పరీక్ష కేంద్రాల్లో కలెక్టర్లు, ఎస్పీలు గట్టి బందోబస్తు ఏర్పాటు**

**హైదరాబాద్, నవంబర్ 16:** రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో గ్రూప్-3 పోస్టుల భర్తీకి సంబంధించి ఈ నెల 17, 18 తేదీల్లో పరీక్షలు జరగనున్నాయి. ఈ మేరకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) ఏర్పాట్లు పూర్తి చేసింది. మొదటి రోజు రెండు పరీక్షలు, రెండో రోజు ఒక పరీక్షలు నిర్వహిస్తారు. 17న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పేపర్-1, అదే రోజు మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్-2 పరీక్ష నిర్వహిస్తారు. పేపర్-3 పరీక్ష 18న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహిస్తారు. రాష్ట్రవ్యాప్తంగా 1,401 కేంద్రాల్లో జరిగే గ్రూప్-3 పరీక్షలకు 5.36 లక్షల మంది అభ్యర్థులు హాజరుకానున్నారు. ఇప్పటికే 80 శాతం మంది విద్యార్థులు హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకున్నారని టీజీపీఎస్సీ తెలిపింది. వివిధ ప్రభుత్వ శాఖల్లో మొత్తం 1,388 గ్రూప్-3 పోస్టుల భర్తీకి డిసెంబర్ 2022లో నోటిఫికేషన్ విడుదలైంది. రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్-3 పరీక్షా కేంద్రాల పర్యవేక్షణ బాధ్యతలను జిల్లా కలెక్టర్లు, ఎస్పీలకు అప్పగించింది. పరీక్షా కేంద్రాలను స్వయంగా తనిఖీ చేయాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలో కలెక్టర్లు, ఎస్పీలు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. దాదాపు అన్ని కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. వాటిని టీజీపీఎస్సీ కార్యాలయానికి అనుసంధానం చేసి నేరుగా పర్యవేక్షించేలా చర్యలు తీసుకున్నారు. గ్రూప్-3 అభ్యర్థులను పరీక్ష సమయానికి గంటన్నర ముందుగా పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తారు. పరీక్షా కేంద్రానికి కనీసం గంట ముందుగా చేరుకోవాలని టీజీపీఎస్సీ సూచించింది. పరీక్ష ప్రారంభానికి అరగంట ముందే సెంటర్ల గేట్లను మూసివేస్తామని.. నిమిషం ఆలస్యమైనా అనుమతించమని స్పష్టం చేశారు. ఉద్యోగాల తుది ఎంపిక ప్రక్రియ పూర్తయ్యే వరకు అభ్యర్థులు తమ హాల్ టిక్కెట్లు మరియు ప్రశ్నపత్రాలను భద్రంగా ఉంచుకోవాలని %ు+ూాజ% సూచించింది. డూప్లికేట్ హాల్ టిక్కెట్లు జారీ చేయబడవు.

## లగచర్ల ఘటనలో మహిళలపై అత్యాచారం

**- ఎస్సీ,ఎస్టీ కమిషన్‌కు బిఆర్ఎస్ ఫిర్యాదు - ఇలాంటి ఘటనలు సహించబోమన్న చైర్మన్**



**తొలి సమయం, హైదరాబాద్,నవంబర్16:** సీఎం రేవంత్ రెడ్డి పాలనకు పరాకాష్ట లగచర్ల ఘటన అని బీఆర్ఎస్ నేతలు మండిపడ్డారు. లగచర్లలో రైతులు దాడులు చేశారన్న నెపంతో పోలీసులు అక్కడి మహిళలపై లైంగిక దాడులకు పాల్పడ్డారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌లు విమర్శించారు. బాధిత మహిళలతో కలిసి శనివారం ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బాధిత మహిళలు తమపై పోలీసులు దాడికి పాల్పడ్డారని కమిషన్‌కు వివరించారు. రైతులు దాడులు చేశారనే కారణంతో అర్ధరాత్రి ఇంటిపైకి వచ్చి బూతులు తిట్టారని.. వేధించారని చెబుతూ ఆవేదన వ్యక్తం చేశారు. తమపై దాడి చేసిన పోలీసులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, అత్యాచార కేసులు నమోదు చేయాలని విజ్ఞప్తి చేశారు. కమిషన్‌కు ఫిర్యాదు చేసిన అనంతరం బీఆర్ఎస్ ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ మీడియాతో మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి తన నియోజకవర్గంలో ఫార్మా కంపెనీ కోసం గిరిజనులపై దురహంకారంతో వ్యవహరిస్తూ వారి భూములు లాక్కుకుంటారని మండిపడ్డారు. సొంత నియోజకవర్గంలో రైతులను మెప్పించడంలో వైఫల్యం చెందిన ముఖ్యమంత్రి... ఈ రాష్ట్ర ప్రజలను ఏ విధంగా మెప్పిస్తాడో చెప్పాలన్నారు. రేవంత్ సీఎం అయితే మాకు లాభం జరుగుతుందని గిరిజనులు అనుకుంటే వారి పొట్టకొడుతున్నాడని విమర్శించారు. ఫార్మా కంపెనీ కారణంగా కాలుష్యంతో జీవితాలు ఆగమవుతాయని లగచర్లలో చిన్న పిల్లలు కూడా చెబుతున్నారని.. ఈ రేవంత్ రెడ్డికి మాత్రం ఎందుకు సోయి లేదో చెప్పాలన్నారు. 'కడుపు కాలి తిరగబడితే వారిపై నాన్ బెయిల్ కేసులు పెట్టడమేంటని అన్నారు. లగచర్లలో నిజానికి ఎస్సీ, ఎస్టీలపైనే దాడి జరిగిందని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. రైతులు దాడులు చేశారన్న నెపంతో మహిళలపై పోలీసులు అసభ్యకంగా ప్రవర్తించారని మండిపడ్డారు. వెంటనే ఆ పోలీసులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులతో పాటు అత్యాచార కేసులను నమోదు చేయాలని డిమాండ్ చేశారు. గిరిజన ప్రజలకు ఎస్సీ, ఎస్టీ కమిషన్ న్యాయం చేస్తుందన్న నమ్మకం ఉందని చెప్పారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ మహిళపై చేస్తున్న దమనకాండను రాష్ట్ర ప్రజానీకమంతా గమనిస్తోందన్నారు. ఈ అంశంపై సమగ్ర దర్యాప్తు జరిపించి న్యాయం చేయాలని కమిషన్‌ను కోరామని ఆయన చెప్పారు. ఎస్సీ, ఎస్టీ మహిళలపై దాడులను నియంత్రించే విషయంలో కమిషన్ కఠినంగా వ్యవహరిస్తుందని ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య చెప్పారు. అత్యాచార ఆరోపణలకు సంబంధించి విచారణ జరుపుతామన్నారు. త్వరలోనే లగచర్లలో కమిషన్ పర్యటిస్తుందన్నారు. ఎస్సీ, ఎస్టీలకు అన్యాయం జరిగితే ఎట్టి పరిస్థితుల్లో ఊరుకోమని గట్టిగా చెప్పారు. ఫార్మా కంపెనీ కారణంగా భూములు కోల్పోతున్న గ్రామస్థులకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. కమిషన్‌ను కలిసిన వారిలో ఎమ్మెల్యేలు కోవలక్ష్మి, అనిల్ జాదవ్, నాయకులు, జాన్సన్ నాయక్, రూప్ సింగ్ సహా పలువురు బీఆర్ఎస్ నేతలున్నారు.

### ఉత్తరప్రదేశ్‌లో అర్ధరాత్రి

## అగ్నిప్రమాదం

**మెడికల్ కాలేజీ చైల్డ్‌వార్డ్‌లో షార్ట్‌సర్క్యూట్ !!**

**10 మంది చిన్నారులు మృతి**

**మరో16 మంది చిన్నారులు తీవ్ర గాయాలు**

**ఝాన్సీ, నవంబర్ 16 :** ఉత్తరప్రదేశ్ రాష్ట్రం ఝాన్సీలోని మెడికల్ కాలేజీ చైల్డ్‌వార్డ్‌లో శుక్రవారం అర్ధరాత్రి జరిగిన అగ్నిప్రమాదంలో 10 మంది చిన్నారులు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో మరో16 మంది చిన్నారులు తీవ్రంగా గాయపడ్డారు. షార్ట్‌సర్క్యూట్ వల్లే మంటలు చెలరేగాయని ఇంతకుముందు చెప్పినా ఇప్పుడు భిన్నమైన వార్తలు వస్తున్నాయి. ఆక్సిజన్ సిలిండర్ పైపును కనెక్ట్ చేసేందుకు ఓ నర్సు అగ్గిపుల్ల వెలిగించిందని, అగ్గిపుల్ల వెలిగిన వెంటనే వార్డు మొత్తం మంటలు చెలరేగాయని ప్రత్యక్ష సాక్షి చెప్పారు. ఝాన్సీలోని రాణి లక్ష్మీబాయి మెడికల్ కాలేజ్‌లో తన కొడుకును చేర్చిన వారిలో హమీర్‌పూర్ నివాసి భగవాన్ దాస్ ఒకరు. నిన్న మంటలు చెలరేగినప్పుడు.. భగవాన్ దాస్ వార్డులో ఉన్నాడు. ప్రాథమిక విచారణలో షార్ట్ సర్క్యూట్ కారణమని అధికారులు తెలిపారు. కానీ ఈ ఘటన వెనుక అసలు కారణాన్ని ప్రత్యక్ష సాక్షి భగవాన్ దాస్ చెప్పాడు. భగవాన్ దాస్ ప్రకారం.. పిల్లల వార్డులో ఆక్సిజన్ సిలిండర్ పైపును కనెక్ట్ చేయడానికి నర్సు అగ్గిపుల్లని వెలిగించింది. ఆమె అగ్గిపెట్టె వెలిగించిన వెంటనే, వార్డు మొత్తం మంటలు చెలరేగాయి. మంటలు చెలరేగిన వెంటనే, భగవాన్ దాస్ 3 నుంచి 4 మంది పిల్లలను తన మెడకు చుట్టికుని బయటకు పరిగెత్తాడు. కొంత మందిని రక్షించాడు. ఇదిలా ఉండగా.. ఈ ఘటనపై మరో ఆశ్చర్యకరమైన విషయం తెలిసింది.

# షరతులను తొలగించి మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలి

## ఎన్ఎఫ్ఐ డబ్ల్యు రాష్ట్ర అధ్యక్షులు సృజన



**తొలి సమయం ఇల్లందు నవంబర 16:** జనగణన, నియోజకవర్గాల పునర్విభజన షరతులను తొలగించి 33 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని ఎన్ఎఫ్ఐ డబ్ల్యు రాష్ట్ర అధ్యక్షులు సృజన డిమాండ్ చేశారు. ఎన్ఎఫైడబ్ల్యూ విస్తృతస్థాయి జిల్లా నిర్మాణ కౌన్సిల్ సమావేశం శనివారం ఎన్ఎఫ్ఐ డబ్ల్యు జిల్లా కార్యదర్శి గీత అధ్యక్షతన వనపర్తి కార్యాలయంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొని ఆమె మాట్లాడారు. 9 ఏళ్ళు మహిళా రిజర్వేషన్లను గురించి పట్టించుకోని బిజెపి ప్రభుత్వం ఎన్నికల ముందు ఓట్ల కోసం సెప్టెంబర్ 19, 2023న చట్టసభల్లో మహిళలకు 33% రిజర్వేషన్ బిల్లును ఆమోదించిందన్నారు. ఈ చట్టాన్ని దేశంలో జనగణన, నియోజకవర్గాల పునర్విభజన అనంతరం అమలు చేయాలని చట్టంలో షరతులు పెట్టిందన్నారు. షరతులను తొలగించి రానున్న అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికల్లో రిజర్వేషన్లు అమలు చేసి చిత్తశుద్ధి నిరూపించుకోవాలన్నారు. మహిళలకు రాష్ట్ర శాసనసభ పార్లమెంట్ ఉభయసభల్లో మహిళలకు 50% రిజర్వేషన్ కల్పించాలని భారత జాతీయ మహిళా సమాఖ్య సెప్టెంబర్ 12, 2024న ఢిల్లీలో సమావేశమై తీర్మానించింది అన్నారు. ఇందుకోసం రెండో దశ పోరాటం చేయాలని నిర్ణయించిందన్నారు. అసెంబ్లీ పార్లమెంట్ స్థానిక సంస్థల్లో మహిళల ప్రాతినిధ్యం పెరగాల్సిన అవసరం ఉందన్నారు. అందుకోసం గ్రామాల్లో సంఘాలు ఏర్పాటు చేసుకొని మహిళల హక్కుల కోసం, ఎన్నికల్లో విజయం కోసం కృషి చేయాలన్నారు. మహిళలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన ఎన్నికల హామీలు అమలు కోసం మహిళలు సంఘటితంగా పోరాడాలన్నారు. 33% మహిళా రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలని, అర్హత ఉన్న ప్రతి మహిళకు రూ. 2500 ఇవ్వాలని, పింఛన్లు పెంచాలని ప్రభుత్వాలు వెంట పడాలన్నారు. భారత జాతీయ మహిళా సమాఖ్య 22వ మహాసభలుడిసెంబర్ 6, 7, 8 తేదీల్లో ఢిల్లీలో జరగనున్నాయన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో 33% మహిళా రిజర్వేషన్లలో కొన్ని అత్యవసరమైన మార్పులు చేయాలని నవంబర్ 23న హైదరాబాదులో రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్రం నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఇందుకు సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. ఎన్ఎఫ్ఐ డబ్ల్యు ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షురాలు కళావతమ్మ, సిపిఐ జిల్లా కార్యదర్శి కె విజయరాములు, సిపిఐ వనపర్తి పట్టణ కార్యదర్శి జే. రమేష్, ఏఐటియూసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ సందేశాలు ఇచ్చారు. పట్టణ కన్వీనర్ జయమ్మ, కో కన్వీనర్లు సునీత, భూమిక, శిరీష వివిధ మండలాల నుంచి మహిళా నాయకులు పాల్గొన్నారు.

# గ్రూప్-3 పరిక్ష నిర్వహణకు సర్వం సిద్ధం

## జిల్లా కలెక్టర్, మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్



**తొలి సమయం కలక్టరేట్ నవంబర్ 16:** జిల్లాలో (21) పరీక్ష కేంద్రాలు జిల్లావ్యాప్తంగా పరీక్షలకు హాజరుకానున్న 7592 మంది అభ్యర్థులు, చీఫ్ సూపర్డెంట్లు (21) రూట్ ఆఫీసర్స్ (6) జిల్లాస్థాయి ప్రత్యేక అధికారులు (24) మంది, ఫ్లయింగ్ స్క్వాడ్స్ (10) ఐడెంటిఫికేషన్ అధికారులు (86)మందిపరీక్షలు జరిగే పాఠశాలలు,కాలేజీలలో చదివే విద్యార్థిని, విద్యార్థులకు లోకల్ హాలిడే ఉంటుంది కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ సమాచారం ప్రకారం ఈ నెల 17,18 న జరిగే గ్రూప్ -3, పరిక్ష కేంద్రాల ప్రత్యేక అధికారులు, చీఫ్ సూపెరెండెంట్లు ,రూట్ ఆఫీసర్స్, డిపార్ట్మెంట్ ఆఫీసర్స్, ఫ్లయింగ్ స్క్వాడ్ సంబంధిత అధికారులతో కలెక్టర్ కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వం కేటాయించిన అన్ని పరీక్షా కేంద్రాలను అధికారులు ముందు రోజే చేరుకొని అన్ని సదుపాయాలు ఉన్నాయి లేనిది గమనించి, లేనట్లయితే సంబంధిత అధికారులతో ప్రతిది సమకూర్చుకోవాలని కోరారు. పరిక్ష కేంద్రంలో నిరంతర విద్యుత్ , మంచి నీరు, టాయిలెట్స్ సౌకరులు కల్పించాలని, ముఖ్యంగా అంగవైకల్యం ఉన్న అభ్యర్థులకు గ్రౌండ్ ఫ్లోర్‌లో పరిక్ష రాసే విధంగా అన్ని ఏర్పాట్లు చేయాలని , అవసరం ఉన్న వారికి స్క్రైబ్ లు అందించే విధంగా చర్యలు చేపట్టాలని అదేశించారు. ప్రతి ఒక్క రూట్ అధికారులు తమకు కేటాయించిన రూట్‌లో పరిక్ష ప్రశ్న పత్రాలు తరలించి సమయంలో ఎటువంటి ఇబ్బందీ లేకుండా పోలీసు బందోబస్తుతో ప్రరీక్ష కేంద్రాన్ని చేరుకోవాలని దారిలో ఏటువంటి సమస్య ఏదురు అయిన వెంటనే సంబంధించిన అధికారులకు తెలియజేయ్యాలన్నారు.ప్రతి ఒక్క డిపార్ట్మెంట్ అధికారులు పరిక్ష కేంద్రంలోకి కేవలం ఐడెంటిటీ కోసం హాల్ టికెట్ తో పాటు ఆధార్ కార్డు , పాన్ కార్డు లేదా మరియు ఏ ఇతర ప్రభుత్వ ఆమోదించిన గుర్తింపు కార్డు మాత్రమే సమర్పించే విధంగా చర్యలు ఉండాలని అన్నారు. ఏ ఒక్క అభ్యర్థి తమ వెంట సెల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్, ఏ ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు కేంద్రం లోకి అనుమతించకుండా పకడ్బందీ చర్యల చేపట్టాలన్నారు. కేంద్రం లో ఉన్న ఐడెంటికల్ అధికారులు సరి అయిన సమయంలో బయో మెట్రిక్ పద్ధతిలో అటెండెన్స్ తీసుకోవాలని,అటెండెన్స్ తీసుకునే క్రమంలో ఏటువంటి సాంకేతిక సమస్యలు తలెత్తిన వెంటనే తమ పై- అధికారులకు సమాచారం అందించాలని కోరారు. ప్రతి ఒక్క ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి ఎప్పటికప్పుడు పరిక్ష కేంద్రాలను సందర్శించే విధంగా చర్యలు ఉండాలని కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో,అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మాచారి, రీజినల్ కోఆర్డినేటర్ డాక్టర్ ఏ. బలరాం నాయక్, ఆర్‌డిఓ కృష్ణవేణి,గ్రూప్3, ప్రత్యేక అధికారులు జిల్లా కలెక్టరేట్ సూపర్డెంట్స్ భద్రకాళి,బాలకృష్ణ, టెలికాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత చీఫ్ సూపరెండెంట్లు, లోకల్ రూట్ , ఫ్లయింగ్ స్క్వాడ్ , ఐడెంటికల్ అధికారులు పాల్గొన్నారు.

# ఆర్జీయూకేటీ వద్ద మూడెంచల భద్రత

## వివిధ ప్రాంతాల నుంచి భారీగా తరలించిన ఏబీవీపీ కార్యకర్తలు

**బాసర, నవంబర్ 16:** విద్యార్థిని ఆత్మహత్యపై బాసర ఆర్జీయూకేటీ ముట్టడికి ఏబీవీపీ పిలుపునిచ్చింది. దీంతో విద్యాలయం వద్ద అధికారులు భద్రతను కట్టుదిట్టం చేశారు. ప్రధాన ద్వారం వద్ద మూడంచెల భద్రత ఏర్పాటు చేశారు. వివిధ ప్రాంతాల నుంచి విద్యార్థులు, ఏబీవీపీ కార్యకర్తలు తరలివస్తుండటంతో బాసర రైల్వే స్టేషన్, అమ్మవారి ఆలయం వద్ద భారీగా పోలీసులు మోహరించారు. వచ్చినవారిని వచ్చినట్లు అరెస్టు చేసి సమీపంలోని పోలీస్ స్టేషన్లకు తరలిస్తున్నారు. అమ్మవారి దర్శనానికొచ్చిన భక్తులను కూడా అనుమానంతో అదుపులోకి తీసుకుంటున్నారు. మీడియా ప్రతినిధులపై కూడా పోలీసులు ఆంక్షలు విధించారు. జర్నలిస్టుల సెల్‌ఫోన్లు తీసుకుని వీడియోలను డిలీట్ చేశారు. ఇక నిజామాబాద్‌లోనూ ఏబీవీపీ కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేశారు. ఈ నెల 11న ఆర్జీయూకేటీలో పీయూసీ సెకండియర్ చదువుతున్న స్వాతిప్రియ ఆత్మహత్య చేసుకున్నది. సోమవారం ఉదయం తోటి విద్యార్థినులు టిఫిన్ చేయడానికి పిలువగా రానని చెప్పింది. అనంతరం అరగంట తర్వాత తన గదిలో ఫ్యాన్‌కు ఉరేసుకుని కనిపించింది. కాగా, విద్యార్థిని గదిలో పోలీసులు ఓ లేఖను స్వాధీనం చేసుకున్నారు. అయితే తమ కుమార్తె బలవన్మరణానికి అధికారులు నిర్లక్ష్యమే కారణమని విద్యార్థిని తల్లిదండ్రులు ఆరోపించారు. స్వాతిప్రియ రూమ్‌లో ఉంటున్న స్నేహితురాలికి, మరో విద్యార్థికి గొడవ జరిగిందని, దీనిపై తమ కూతురు గట్టిగా మాట్లాడితే ఆ విద్యార్థి ఆమెను బెదిరించాడన్నారు. ఈ విషయమై తాము అధికారులకు ఫిర్యాదు చేశామని, తర్వాత అతడిని సస్పెండ్ కూడా చేశారన్నారు. ఆ విద్యార్థి బెదిరిస్తున్నా అధికారులు పట్టించుకోనందువల్లే తమ కుమార్తె ఆత్మహత్య చేసుకున్నదని ఆరోపించారు. అయితే ఘటనకు బాధ్యులైన వారిని శిక్షించాలంటూ విద్యాలయం వద్ద ఏబీవీపీ నాయకులు ఆందోళనకు దిగారు.

### తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు

# పాటిబండ్ల రాధమ్మ. మృతి



**తొలి సమయం ఇల్లందు నవంబర 16:** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు సిపిఐ సీనియర్ నాయకురాలు మృతి చెందారు వయస్సు 95,అనారోగ్య కారణంగా మృతి చెందారు,వారి మృతి పట్ల సిపిఐ జాతీయ సీనియర్ నాయకులు కామ్రేడ్ పువ్వాడ నాగేశ్వరావు సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ లు పార్టీ పతాకాన్ని కప్పి నివాళు లర్పించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు ఏపూరిలతాదేవి. ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఇటికాల రామకృష్ణమండల కార్యదర్శి పుచ్చకాయ వెంకటేశ్వర్లు. మండల నాయకులు. ఎస్ కే సలీం. శతకోటి సత్యనారాయణ గారు. చిలుకూరుపు ప్రభాకర్ రావు. మరియు గ్రామ నాయకులు జగ్గయ్య. తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదంలో ఐదుగురికి తీవ్ర గాయాలు




**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 16:** అతివేగంగా వెళుతున్న కారు అదుపుతప్పి సింగరేణి వాహనాన్ని ఢీకొట్టింది,హైదరాబాద్ కు చెందిన రోహిత్, కిరణ్, కీర్తి, ప్రవళిక, దీప్తి కలిసి హైద్రాబాద్ నుంచి భద్రాచలం వెళ్తున్నారు. మండల పరిధిలోని వెంకట్యాతండా మూలమలుపు వద్ద ఎదురుగా వస్తున్న సింగరేణి వాహనాన్ని అతివేగంగా ఢీకొనడంతో కారులో ప్రయాణిస్తున్న 5గురికి తీవ్ర గాయాలయ్యాయి. డ్రైవర్ రోహిత్ పరిస్థితి విష మంగా ఉంది. టేకులపల్లి ఎస్సై పోగుల సురేష్ ఘటనాస్థలికి చేరుకొని క్షతగాత్రులను 108 అంబులెన్స్‌లో కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# గుట్కా అంబర్ పాకెట్లు పట్టివేత..




**తొలి సమయం ఇల్లందు నవంబర్ 16 :** సీఐ మరియు ఎస్ఐ సందీప్ సమాచారం అను సరించి మధ్యాహ్నం సమయంలో ఇల్లందు పోలీస్ లకు నమ్మదగిన సమాచారం మేరకు ఇల్లందు పట్టణం బస్టాండ్ సమీపంలో శ్రీ లక్ష్మీ గణపతి కిరాణం షాపులో తనిఖీ చేయగా తనిఖీ లో ఆర్ఆర్ 42 టొబాకో ప్యాకెట్లు,మరియు హాయ్ తోబాకో 14 ప్యాకెట్లు, మరియు అంబర్లు 5 ప్యాకెట్లు మరియు విమల పాన్ మసాలా ప్యాకెట్లు 10 జేకె టొబాకో ప్యాకెట్లు 110,విఐపి టొబాకో10 ప్యాకెట్లు మరియు పాన్ బహార్ గుట్కా బాక్సులు 9ఉన్నాయని వి1,గుట్కా 15 ప్యాకెట్లు లభించాయి. తనిఖీ చేయ గా షాపులో అక్రమంగా నిల్వ ఉంచిన అంబర్లు, గుట్కాలు స్వాధీనం చేసుకు న్నాము.అంబర్ లను గుట్కాలను స్వాధీన పరుచు కొని సదర్ షాపు యజ మాని గుగులోతు శంకర్ నీ అదుపులోనికి తీసుకు న్నాము. ఇట్టి గుట్కాల విలువ మార్కెట్లో 30,000 వేల రూపాయల ఉంటుందని అంచనా వేశారు గుట్కాలను పోలీస్ స్టేషన్ కి తరలించి నిందుతుల పై కేసు నమోదు చేసారు కోర్టులో హాజరు పరిచారు.

# న్యాయం కోసం హైకోర్టుకు
# మానుకోట జర్నలిస్టులు



- మానుకోట జర్నలిస్ట్ ల ఇండ్ల స్థలాల్లో అధికారుల కోర్ట్ ధిక్కారం?
- కోర్ట్ ఉత్తర్వుల ప్రకారం లబ్ధిదారులైన 58 మంది జర్నలిస్టుల్లో అర్హతలేని వారిని తొలిగించారా!
- ఇండ్ల స్థలాలు రాక కోర్ట్ మెట్లేక్కిన 16 మందిలో అర్హులు అనర్హులు గుర్తించి జాబితా తయారు చేశారా?
- ఎవరి ప్రయోజనం కోసం జర్నలిస్టుల్లో బీపీఎల్ పేరున అర్హులు అనర్హులు అనే బేధాలు సృష్టించారు.
- న్యాయం కోసం హైకోర్టు మెట్లు ఎక్కనున్న మానుకోట జర్నలిస్టులు

ఇటీవల జిల్లాలో నకిలీ జర్నలిస్టులు మానుకోట లో ఉన్నారని, నిరంతరం అధికారులను వేధిస్తున్నారని. ఏ అన్యం పుణ్యం తెలువని అధికారులను అరిగోస పెడుతున్నారు అని కలక్టరేట్ లోని మొత్తం శాఖల అధికారులు ఐక్యంగా నకిలీలపై మరీ ప్రెస్ మీట్ పెట్టారు జిల్లా ఎస్పీకి ఆ నలుగురు నకిలీల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని. కంప్లైంట్ చేశారు, ఒకరు ఇద్దరు వెదవలు ఉంటే ఉండవచ్చును నేరుగా వారిపై చట్టపరమైన తీసుకోకుండా.. పదే పదే నకిలీలు అనే పదాన్ని సంభోధిస్తూ డప్పు కొట్టి టమ్ కా వేశారు.మొత్తం రాష్ట్రములోనే లేని నకిలీలు మానుకోట లోనే ఉన్నట్లు, దీనికి తోడుగా అర్హులైన జర్నలిస్టులు. నికార్సైన జర్నలిస్టు సంఘాల నాయకులు కూడా అధికారులకు పై మమకారం పెంచుకొన్నారు నకిలీ జర్నలిస్టు ల పై చర్యలు తీసుకోవాలని మసాలా జోరుగా దట్టించారు.. మొత్తం ఈ ఎపిసోడ్ కంటే ముందు జర్నలిస్టుల్లో కుంపటి రగిలించిన కథనం కూడా జిల్లా కలెక్టర్ మరియు మేజెస్ట్రేట్ గారితో పాటుగా ప్రజా ప్రతినిధులు, మంత్రులు కూడా తెలుసుకోవాలని మనవి...

**తొలి సమయం ప్రధాన ప్రతినిధి మహబూబాబాద్ నవంబర్ 16:**


మానుకోట అధికారులది కోర్టుదికారమా! లేక చేసిన పొరపాట్లు కాలానికి వదిలేస్తే .. కోర్టు ఇచ్చిన ఉత్తర్వులు కాలగర్భంలో కలిసిపో తాయి అనే పన్నాగమా! తెలువదు కాని మొత్తం మీద వాస్తవాలు బయటికి రాకుండా...అధికారులు గేమ్ప్లే చేస్తున్నారని అనుమానాలకు తావిస్తోంది..

ఇటీవల బీపీఎల్ పథకము ద్వారా 58 మంది జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చారు. ఇండ్ల స్థలాలు రాని 16 మంది జర్నలిస్టులు కోర్టు ను ఆశ్రయించారు.. కోర్టు సంబంధిత అధికారులను పిలిపించుకొని వివరణ అడి గింది.. సమాధానంగా 58 మందికి ఇచ్చింది నిజమే. కేవలం వారి పేర్లు పట్టాలపై రాసి ఇచ్చాము.. లబ్ధిదారులకు ఫిజికల్ పొజిషన్ హ్యాండ్ ఓవర్ చేయలేదు, ఎన్ ఓ సి ఇవ్వలేదు అని సమాధానము చెప్పారు,

## కోర్టు అధికారులను మందలించింది
### ఉత్తర్వులను బుట్టదాకలు చేశారు

లబ్ధి దారుల 58 మందిలో అర్హత ఉన్నవారిని మరియు కోర్టుమెట్లు ఎక్కిన 16మందిలో అర్హత లేని వారెవరో గుర్తించి.. అందరికీ న్యాయం చేయండి అని 10 నెలల క్రితం జిల్లా కోర్టు వారు ఉత్తర్వులు ఇచ్చారు. ఆ ఉత్తర్వులను అధికారులు బుట్ట దాఖలు చేశారా!లేకుంటే కాలానికి వదిలేస్తే అంతా సదురుకొని వాస్తవాలు కాలగర్భంలో కలిసిపోతాయి అనే తప్పుడు అంచనాకు వచ్చారా! .కోర్టు నివేదికను లెక్కచేయ కుండా.. నిజమైన లబ్దిదారులను ఎంపిక చేయకుండానే 58మందికి పరోక్షంగా పురమా ఇస్తున్నారు. లీగల్ గా జాగ్రత్త పడుతూనే అధికారులు సహకరిస్తున్నారు..ఆ 58మంది జర్నలిస్టులు ప్రజా ప్రతినిధులను బురిడీకొట్టిస్తున్నారు.. కాలనీ నిర్మాణాలు చేపడుతున్నారు,ఓ మాజీ మంత్రి నిధుల నుండి ఐదు లక్షలు ఎమ్మెల్సీ నిధుల నుండి 15 లక్షలు సాంక్షన్ చేపించుకున్నారని సమాచారం..

జిల్లా కేంద్రంలో పనిచేసే జర్నలిస్టులకు మాత్రమే ఆధార్ కార్డు ఆధారంగా ప్లాట్స్ ఇవ్వాలనే నామ్స్ కు నీళ్లు వదిలారు వేరువేరు మండలాలలో నివసిస్తున్న వేరు వేరు జిల్లాల్లో పనిచేసిన జర్నలిస్టులకు. కలెక్టరేటు సమీపంలో విలువైన భూములను కట్టబెట్టారుసాక్షి పత్రికలో పనిచేసే ఓ స్టాఫ్ రిపోర్టర్ కు ఇంతకుముందు సిద్దిపేటలో ప్లాట్ తీసుకున్నాడు ఓ జర్నలిస్టుకు అర్హత లేదని చెప్పి 58 మందిలో ఉన్న ఒక జర్నలిస్టు నోట్లో మట్టి కొట్టి.. ఆ స్థానంలో ఇతని పేరు ఎక్కించుకున్నాడు గుండె రగిలిన ఆ జర్నలిస్ట్ అవమానంతో తల దించుకొని మౌనంగా ఎలా ఉంటారో అధికారులే



Relation Officer Mahabubabad and he has communicated the list of working journalists containing with (58) names for House sites. As per the list, the then Tahasildar, Mahabubabad has distributed patta certificates to them. But the petitioner herein is alleging that some of beneficiaries are found ineligible and requested to cancel thouse pattas and issue house site pattas to all the eligible journalists irrespective of accreditation cards. In this regard, it is submitted that even the distribution of House site pattas, earlier no physical possession

TAHSILDAR, MAHABUBABAD Cont..2..

Scanned with OKEN Scanner


..2..

was delivered, hence at the time of delivery of physical possession once again we will verify the eligibility of beneficiaries, this respondent submit that the petitioners may approach DPRO to send their names for consideration. Further, if any additional requisition received from the DPRO office, we will verify the eligibility and pattas may be issued to them as per availability of Government land and also the Double bead room houses as per the ratio.

**అధికారులకు కోర్టు ఇచ్చిన ఉత్తర్వు**

తెలియ జేయాలి, సాక్షి కి చెందిన నికార్సైన జర్నలిస్టు గురించి గత సంవత్సరం రెండు నెలల ఆయన పెరియేడ్ లోని అక్రమాల తతంగం గురించిన సమగ్ర సమాచారం నెక్స్ట్ ఎపిసోడ్ లో ఉంటుంది అనేది గమనార్హం

కనుక అర్వత ఉన్న వారెవరు అర్హత లేని వారెవరో తెలియజేయాల్సిన అధికారులే జర్నలిస్టుల మధ్యన గత సంవత్సరం నుండి అగ్గిరాజేశారు.. కనుక జిల్లా మెజిస్ట్రేట్ మరియు కలెక్టర్ గారు సమాలోచన చెయ్యాలి నకిలీలు, ఒరిజినల్ ఎవరో తేల్చి ఈ సమస్యకు పరిష్కారం వెతకాలని మానుకోట జర్నలిస్టు సమాజం, మరియు పౌర సమాజం, విద్యావం తులు, బుద్ది జీవులు కోరుకుం టున్నారు లేనియెడల అన్యాయం జరిగిన 16 మంది జర్నలిస్టులు హైకోర్టును ఆశ్రయిస్తామని వారి అభిప్రాయాలను తెలియజేస్తున్నరు



| | | |
|---|---|---|
| 37 | Jai Telangana TV (INB News) | ALAKUNTLA SRINIVAS |
| 38 | Ma Telangana TV | KARAM JEEVAN |
| 39 | News 9 Today | CHIRRAGONI UDAYDHEER |
| 40 | TV 6 News | Vemula Ayodhya Ramulu |
| 41 | Bahujana TV News | CHATLA.KIRAN KUMAR |
| 42 | Sri Maruthi Digital Cable Netw | INJAMURI VISHNU KUMAR |
| 43 | Bathukamma TV | NALLAKUNTLA KARUNAKAR |



| | | | |
|---|---|---|---|
| 36 | Jai Telangana TV | PADMAM VIKRANTH | P.Bikshapath |
| 37 | Jai Telangana TV (INB News) | ALAKUNTLA SRINIVAS | A.Saraiah |
| 38 | Ma Telangana TV | KARAM JEEVAN | K.Upender |
| 39 | News 9 Today | CHIRRAGONI UDAYDHEER | Ch.Venkate |
| 40 | Sakshi | EERAGANI BIKSHAM | E.Ramacha |
| 41 | Bahujana TV News | CHATLA.KIRAN KUMAR | Ch.Venkat |
| 42 | Sri Maruthi Digital Cable Netw | INJAMURI VISHNU KUMAR | I.Venkata Ramanaiah |
| 43 | Bathukamma TV | NALLAKUNTLA KARUNAKAR | N.Ramaiah |
| 44 | News 9 Today | POTHUGANTI SATHISH | P.Upendr |

**ఇండ్ల స్థలాల లిస్టు లో 40వ సీరియల్ నంబర్ లో ఉన్న మానుకోట సాక్షి స్టాఫ్ రిపోర్టర్ ఫేక్ అర్హత చూపించి రెండవ సారి ప్లాట్ కొట్టేసాడు..**

---

# డిసెంబరు 20,21తేదీలలో ఇల్లందు లో జరుగు
# సీపీఎం భద్రాద్రి జిల్లా3వ మహాసభలు జయప్రదం చేయండి

**మహాసభల ఆహ్వాన సంఘాన్ని ప్రకటించిన సీపీఎం**

**తొలి సమయం ఇల్లెందు నవంబర్ 16:**

ఆహ్వాన కమిటీ గౌరవాధ్యక్షులు గా సీపీఎం రాష్ట్ర నేత పి సోమయ్య,అధ్యక్షులుగా ప్రముఖ వ్యాపారవేత్త ,సింగరేణి మర్చంట్ అసోసియేషన్ నేత జుగల్ కిషోర్ ఖండెల్వాల్,ప్రధాన కార్యదర్శిగా అబ్దుల్ నబి ల తో పాటు పట్టణ ప్రముఖ డాక్టర్లు, లాయర్లు, విద్యా సంస్థల అధినేతలు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు 167 మంది తో జిల్లా మహాసభల.ఆహ్వాన సంఘ కమిటీ నీ ఈ నెల 9న ఎన్నుకున్నట్లు శుక్రవారం జరిగిన పార్టీ మండల కమిటీ సమావేశంలో సీపీఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులుఏ జే రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ.. సీపీఎం పార్టీ ఏర్పడ్డ నాటినుండి బోగ్గగనులకు పుట్టినిల్లయిన ఇల్లందులో జిల్లా పార్టీ మహాసభలు జరుగడం ఇదే ప్రథమమని ఆయన అన్నారు. జిల్లా వ్యాప్తంగా 23మండలాలు, పట్టణాలకు చెందిన పార్టీ శ్రేణులు వెయ్యి మందికి ఇల్లందు ఆతిథ్యం ఇవ్వడం హర్షనీయమనిఅన్నారు ఈ మహాసభలలో ప్రజా సమస్యలపై చర్చించి అనేక ప్రజా ఉద్యమాలకు రూపకల్పన,దిశా నిర్దేశం చేయడం జరిగుతుందని ఆయన అన్నారు.ఎర్రజెండాలను ఆదరించిన చరిత్ర ఇల్లందు కొత్తేమీ కాదని ఆయన అన్నారు.ఇల్లందు ప్రజలు, మేధావులు వ్యాపార వాణిజ్య సంస్థలు డాక్టర్లు లాయర్లు విద్యా సంస్థల అధినేతలు, సంఘ సేవకులు, ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు,లౌకిక ప్రజా స్వామ్య వాదులు హార్థికంగా ఆర్థికంగా సీపీఎం పార్టీ కి తోడ్పాటు ను అందించాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశానికి మాదారపు వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించగా అబ్దుల్ నబి, ఆలేటి కిరణ్ కుమార్, ఎస్ కే ఖాదర్, జైబున్నిసా,వాసం రాము,సంధ్య, సుల్తానా తదితరులు పాల్గొన్నారు.



# చంద్రబాబునాయుడి ఇంట విషాదం

**- మాజీఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడు మృతి - ఢిల్లీ నుంచినేరుగా హైదరాబాద్ చేరుకున్న బాబు**

**- నివాళి అర్పించిన లోకేశ్, తదితరులు - సంతాపం తెలిపిన స్పీకర, డిప్యూటి సిఎం, మంత్రులు**

**హైదరాబాద్,నవంబర్16:** ఏపీ సీఎం చంద్రబాబునాయుడి ఇంట విషాదం నెలకొంది. బాబు సోదరుడు, మాజీ చంద్రగిరి ఎమ్మెల్యే రామ్మూర్తి నాయుడు అనారోగ్యంతో మృతి చెందారు. గుండె సంబంధిత సమస్యలతో హైదరాబాద్‌లోని ఏఐజీ ఆస్పత్రిలో చేరిన ఆయన.. చికిత్స పొందుతూ శనివారం మధ్యాహ్నం తుదిశ్వాస విడిచారు. 1994లో తెదేపా నుంచి రామ్మూర్తి చంద్రగిరి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. రామ్మూర్తి నాయుడికి భార్య ఇందిర, కుమారులు నారా రోహిత్, గిరీశ్ ఉన్నారు. చిన్నాన్న ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్న ఏపీ మంత్రి నారా లోకేశ్ తన కార్యక్రమాలను రద్దు చేసుకొని శనివారం ఉదయమే హైదరాబాద్ చేరుకున్నారు. దిల్లీలో ఉన్న సీఎం చంద్రబాబు మహారాష్ట్ర పర్యటన రద్దు చేసుకుని హైదరాబాద్ చేరుకున్నారు. ఎయిర్‌పోర్టు నుంచి నేరుగా గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రికి వెళ్లారు. ఆదివారం నారావారిపల్లెలో రామ్మూర్తి నాయుడు అంత్యక్రియలు నిర్వహించనున్నారు. ఈ మేరకు భౌతిక కాయాన్ని తరలిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. నాతమ్ముడు,చంద్రగిరి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడు మమ్మల్ని విడిచి వెళ్లిపోయాడని బాధాతప్త హృదయంతో తెలియజేస్తున్నానని సిఎం చంద్రబాబు తెలిపారు. రామ్మూర్తి నాయుడు ప్రజా జీవితంలో పరిపూర్ణ మనసుతో ప్రజలకు సేవలు అందించిన నాయకుడు. మా నుంచి దూరమై మా కుటుంబంలో ఎంతో విషాదాన్ని నింపాడు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నాను అని చంద్రబాబు ట్వీట్ చేశారు.మాజీ ఎమ్మెల్యే రామ్మూర్తి నాయుడు మృతి పట్ల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థించారు. న్నాన్న రామ్మూర్తి నాయుడు మృతి తీవ్ర విషాదం నింపిందని నారా లోకేశ్ అన్నారు. ఆయనతో నా చిన్ననాటి అనుబంధం కళ్ల ముందు కదలాడుతోంది. కన్నీటితో నివాళులు అర్పిస్తున్నా. ఇన్నాళ్లూ ఆయన మాకు కనిపించే ధైర్యం.. ఇకపై చిరకాల జ్ఞాపకం. ఆయన ఆత్మకు శాంతి కలగాలి. అంతులేని దుఃఖంలో ఉన్న నా సోదరులు, పిన్ని ధైర్యంగా ఉండాలని కోరుతున్నా అని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోదరుడు, మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడు మరణించారని తెలిసి చింతిస్తున్నానని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. రామ్మూర్తి నాయుడు ఆత్మకు శాంతి చేకూరాలి. సోదర వియోగంతో బాధపడుతున్న సీఎం చంద్రబాబుకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. మహారాష్ట్రలో ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో ఉండటంతో రామ్మూర్తి నాయుడు అంత్యక్రియలకు హాజరు కాలేకపోతున్నా. రామ్మూర్తి నాయుడు కుమారుడు రోహిత్, కుటుంబసభ్యులకు నా సంతాపం తెలుపుతున్నా అని అన్నారు. రామ్మూర్తి నాయుడు మృతికి స్పీకర్ అయ్యన్నపాత్రుడు సంతాపం తెలిపారు. ఈ సమయంలో చంద్రబాబు కుటుంబానికి భగవంతుడు ధైర్యం ఇవ్వాలని కోరుకున్నారు. చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే రామ్మూర్తి నాయుడు మరణంపై తీవ్ర దిగ్భ్రం÷-రతికి గురిచేసిందని శాసన సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు చెప్పారు. ఆయన మృతి తెలుగుదేశం పార్టీకి, చంద్రగిరి నియోజకవర్గ ప్రజలకు తీరని లోటని స్పీకర్ పేర్కొన్నారు. రామ్మూర్తి నాయుడు 1994 నుంచి 1999 వరకూ చంద్రగిరి నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తూ విశేష సేవలు అందించారని అయ్యన్న గుర్తు చేశారు. 994-1996 మధ్య తన సహచర శాసనసభ్యుడిగా రామ్మూర్తి పనిచేశారని, నియోజకవర్గానికి ఆయన విశిష్టమైన సేవలు మరవలేనివని స్పీకర్ అయ్యన్న కొనియాడారు. రామ్మూర్తి నాయుడు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు చెప్పారు. భగవంతుడు వారికి మనోధైర్యం ప్రసాదించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా దేవుడిని ప్రార్థించినట్లు స్పీకర్ చెప్పుకొచ్చారు. రామ్మూర్తి నాయుడి సేవలను తెలుగు ప్రజలు ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటారని స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆశాభావం వ్యక్తం చేశారు.రామ్మూర్తి నాయుడు మృతి దిగ్భ్రాంతికి గురి చేసింది. ఎమ్మెల్యేగా ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను. ఆయన కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. నారా రామ్మూర్తి నాయుడు మృతి ఎంతో బాధించింది. ఆయన కుటుంబం, చంద్రగిరి నియోజకవర్గ ప్రజలకు, తెదేపా కార్యకర్తలకు ఆయన మరణం తీరని లోటు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలి. కుటుంబ సభ్యులకు మనోధైర్యం ఇవ్వాలని దేవుడిని ప్రార్థిస్తున్నానని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తెలిపారు. నారా రామ్మూర్తి నాయుడు మృతి బాధాకరం. ఆయన మృతి నారా కుటుంబానికి తీరని లోటు. ఆయన చంద్రగిరి ఎమ్మెల్యేగా నియోజకవర్గ ప్రజలకు ఎనలేని సేవలు అందించారు. ఆయన పార్టీకి చేసిన సేవలు వెలకట్టలేనివి. రామ్మూర్తి నాయుడు ఆత్మకు శాంతి కలగాలని మాజీ ఎంపి కనకమేడల రవీంద్రకుమార్ అన్నారు.

# ధాన్యం కొనుగోలులో రైతులకు పూర్తి భరోసా

**- అధికారులు సమన్వయంతో క్రియాశీలంగా పనిచేయాలి - విజయవాడ డివిజన్ పరిధిలో 45 కొనుగోలు కేంద్రాలు**

**- ధాన్యం సేకరణ విధానంపై రైతులకు పూర్తి అవగాహన - విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య**

**విజయవాడ,నవంబర్16:** రైతుశ్రేయస్సు దృష్ట్యారాష్ట్రప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ధాన్యం కొనుగోలులో అధికారులు పటిష్ట సమన్వయంతో క్రియాశీలంగా పనిచేయాలని విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య అన్నారు. శనివారం విజయవాడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆర్‌డీవో చైతన్య.. ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లపై పౌర సరఫరాలు, వ్యవసాయం, రెవెన్యూ, మార్కెటింగ్, రవాణా తదితర శాఖల అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. పంట కోతలు, ధాన్యం దిగుబడులు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు, సిబ్బందికి శిక్షణ, ధాన్యం రవాణా, మిల్లులు తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆర్‌డీవో మాట్లాడుతూ రైతుల క్షేమాన్ని, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం రైతు సేవా కేంద్రాల్లో (ఆర్‌ఎస్‌కే) ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని.. ఈ కేంద్రాలపై వీఏఏలు వంటి క్షేత్రస్థాయి సిబ్బంది రైతులకు అవగాహన కల్పించాలన్నారు. మద్దతు ధరలు, ధాన్యం నాణ్యతా ప్రమాణాల గురించి వివరించాలన్నారు. వివరాలతో కూడిన పోస్టర్లను కేంద్రాల్లో ప్రదర్శించా లన్నారు. ఒట కోతలపై పూర్తి అవగాహన ఉంటుంది కాబట్టి అందుకు తగ్గట్లు ప్రణాళికాయుత ఏర్పాట్లతో కొనుగోలు పక్రియ సాఫీగా సాగేలా పనిచేయా లన్నారు. ఏ ఒక్క రైతుకూ ఇబ్బంది అనేది లేకుండా సేవలందించాలన్నారు. ఒకవేళ ఆర్‌ఎస్‌కే ద్వారా కాకుండా ధాన్యాన్ని బహిరంగ మార్కెట్లో అమ్మాలనుకుంటే రైతులు ఆ వివరాలను ఆర్‌ఎస్‌కేలో తప్పనిసరిగా నమోదు చేయాలని, ఇలాంటి రైతుల పేరుతో మరొకరు ధాన్యం విక్రయించకుండా దుర్వినియోగాన్ని అడ్డుకునేందుకు ఈ వివరాలు దోహదం చేస్తాయన్నారు. ఈ విషయంపైనా సిబ్బంది ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. ఇటీవల భారీ వర్షాలు, వరదల వల్ల నష్టపోయిన రైతులకు ఇప్పటికే పరిహారం అందించడం జరిగిందని.. అదే విధంగా రైతుల నుంచి ధాన్యం కొనుగోలుకు విజయవాడ డివిజన్ పరిధిలో 45 కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇబ్రహీంపట్నం మండలంలో 7, విజయవాడ రూరల్‌లో 15, మైలవరంలో 12, జి.కొండూరులో 10, విజయవాడ నార్త్ మండలంలో ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ కేంద్రాల్లో సిబ్బందితో పాటు ఎక్విప్‌మెంట్, గోనె సంచులు అన్నీ సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. సాధారణ రకం (కామన్) క్వింటాకు రూ. 2,300, 75 కిలోలకు రూ. 1,725 అదేవిధంగా గ్రేడ్-ఎ రకం క్వింటాకు రూ. 2,320, 75 కిలోలకు రూ. 1,740 కనీస మద్దతు ధరగా ఉందని వివరించారు. షెడ్యూలింగ్ ప్రకారం గోనె సంచులు, రవాణా వాహనాలు, హమాలీలను సిద్ధంగా ఉంచుకోవాలని.. ప్రతి కేంద్రంలో రెండు చొప్పున హమాలీ బృందాలను సిద్ధంగా ఉంచుకోవాలని అధికారులకు సూచించారు. ఒకవేళ రైతే గోనె సంచులుగానీ, హమాలీలుగానీ, రవాణాగానీ ఏర్పాటు చేసుకుంటే ప్రభుత్వం మార్గదర్శకాల ప్రకారం ఆ సొమ్మును ధాన్యం సొమ్ముతో సహా రైతు ఖాతాలో జమచేయడం జరుగుతుందన్నారు.

## ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ గా నియమితులైన సదానందం గౌడ్ కు ఆత్మీయ సన్మానం

**-శాలువాతో ఘనంగా సన్మానించిన బీసీ సంఘం నాయకులు**



**తొలి సమయం హన్మకొండ నవంబర్ 16:** హన్మకొండ డీఈఓ కార్యాలయం నందు వరంగల్ ఉమ్మడి జిల్లా ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ గా నియమితులైన అనగాని సదానందం గౌడ్ ను, బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు శనివారం పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో బీసీ సంక్షేమ సంఘం నాయకులు కోల ప్రతాప్, పెరుమాండ్ల అనిల్, పంజాల మధు, బొమ్మగాని ఆదర్శ్, శనిగరపు సుమన్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## కులగణన సర్వేకు అందరూ సహకరించండి

**సర్వేలో కుటుంబ వివరాలు నమోదు చేసిన బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్**



**తొలి సమయం జయశంకర్ భూపాల్ పెల్లి నవంబర్ 16:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కులగణన సర్వేకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ కోరారు. మొగుళ్లపల్లి మండల కేంద్రంలో నిర్వహిస్తున్న సమగ్ర సర్వేలో భాగంగా తమ ఇంటివద్ద కుటుంబ వివరాలు నమోదు చేసిన ఆయన అనంతరం మాట్లాడారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఈ నెల 6 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా సామాజిక, రాజకీయ, ఆర్థిక, విద్యా, ఉపాధి సర్వే చేస్తోందని, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వే పట్ల సామాజిక మధ్యమాల్లో వస్తున్న అసత్య ప్రచారాలను ప్రజలేవరు నమ్మొద్దన్నారు. విద్యావంతులు కూడా కొంతమంది సర్వేకు వ్యతిరేకంగా సామాజిక మధ్యమాల్లో మాట్లాడడం విచారకరమన్నారు. అణగారిన వర్గాల ప్రజలకు సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ రంగాల్లో సమన్యాయం చేయడానికే తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సర్వే చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు.

## నవంబర్ 18, సోమవారం ప్రజావాణి కార్యక్రమం రద్దు

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**

**తొలి సమయం మహబూబాబాద్ నవంబర్ 16 :**



గ్రూప్ 3,పరీక్షలు, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నేపథ్యంలో తేది.18.11.2024 సోమవారం నిర్వహించే ప్రజావాణి రద్దు చేయడం జరిగిందని, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ శనివారం ఒక ప్రకటన లో తెలిపారు. జిల్లాలోని అధికారులకు,సిబ్బంది గ్రూప్ 3 ,పరీక్షల నిర్వహణ, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేల విధులలో ఉన్నందున ఎవరు అందుబాటులో ఉండరు అని తెలియజేశారు కావున ప్రజలు దీనిని గమనించి ఈ సోమవారం ప్రజావాణి దరఖాస్తులతో కలెక్టరేట్ కార్యాలయానికి రావద్దని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST: MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101